శ్రీ శ్రీ శ్రీ[illegible]యనమః.

శ్రీబొబ్బిలి పురాధీశ్వరులగు, మహారాజరాజశ్రీ

# శ్రీ వేంకట శ్వేతాచలపతి రంగారావు బహద్దరుగారి

యాస్థాన విద్వత్కవులలో నాకరగు

బ్రహ్మశ్రీ

## మండపాక పార్వతీశ్వరశాస్త్రులవారిచే

రచియింపఁబడిన

# ప్రబంధసంబంధబంధనిబంధనగ్రంథము.

ఇది

శ్రీ "అముద్రితగ్రంథచింతామణి" యందుఁబ్రకటింపఁబడుటకై

గ్రంథకర్తవలనఁబంపఁబడి

శ్రీమత్సర[illegible]నిలయ ముద్రాక్షరశాలయందు ముద్రితమై

యముద్రితగ్రంథచింతామణి పత్రికాధిపతియగు

## పూండ్ల-రామకృష్ణయ్యగారిచేఁ

బ్రకటింపఁబడియె.

శ్రీమత్సరస్వతీనిలయ ముద్రాక్షరశాల.

నెల్లూరు.

1896.

వెల రు 0—4—0

నెల్లూరు.

శ్రీః.

# ఛత్రబంధాంతర్గతశతబంధనామావళి.

---

## సీసమాలిక.

శ్రీశతరుద్రీయ సిద్ధాంతితంబగు విశ్వరూపముగల్గి వెలయుచున్న
విశ్వేశ్వరునిమూర్తి పీఠింపదీక్షించి తల్లిదండ్రులఁగూడి తత్పరంబు
నకుఁబ్రమాదీచ నామకవత్సరంబున నరుగుచుమార్గ మధ్యంబునందు
బంధగర్భకవిత్వ బంధురంబుగ నేరచించినయనవద్య సీసపద్య
శతకంబునందలి ఛత్రబంధంబున నిమిడిననూఱు బంధములవినుఁడు
పద్మకోశాంకుశ పరశుఖట్వాంగత్రిశూలకాసారక పాలఖేట
మల్లాయుధవిశేష మణిశాణపట్టికా ముద్గరోలూఖల ముసలతర్కు-
తాడఘూయోగదం డతులాతులాయన సందంశకర్తరీ శలభ కలభ
శరచాపహలకుంత చామరవీజన డమరకురంగ ఘంటానిషంగ
కమఠనాగస్వర కాహళవల్మీక దండకమండలు దరమయూర
డోలికామాలికాం దోళికాశిబికాగ శంతినాగణికాక ళాచికావి
పంచికాకుంచికా పాదుకాకనకాలు కోర్మికాహార కేయూరమకుట
పీటికాపేటికా వృషవైజయంతికా నాసికాముకుర దీనారకుతుప
కాలచక్రతరీకు లాలచక్రాదర్శ శఫరగదాతాళ శకటఖడ్గ
సింహాసనోపాంగ చిత్రవితానబ ల్వాదళోపధానగ వాత్తుకేళి
జలశృంగవాశికా షట్పంచకోణాహి సవ్యాత్తరగ్రహ చక్రపన్న
గాభరణవరాభ యప్రదముద్రిప టీరకుటీరాల్ప శారిఫలక
యాత్రికద్విశరశ రాసనైకాదశ రుద్రమండలవిమా నాద్రిధూప
దీపనీరాజనాష్టాపదమంత్రపుష్ప ప్రదక్షిణ నమస్కారబంధ
ములనంగశతబంధ ములుగలవింకను బుద్ధిమంతులుసూక్ష్మ బుద్ధిచేత
గల్పించినకొలంది గడువిచిత్రములైన బహుబంధములుగను పట్టునిందు
నివిగాక ప్రాచీనకవులేర్పఱచిన మార్గముననవీన మార్గముననిపుడు
పద్మబంధము నాగబంధము చక్రబంధము గ్రహచక్రబంధముమృదంగ
బంధము సర్వతోభద్రబంధము సౌధబంధము కంకణబంధలింగ
బంధనిశ్రేణికాబంధ గోమూత్రికాబంధంబులు తులసీబంధపుష్ప

— — — — — — — —

మాలికాబంధములు మఱియునులఘుసుదర్శనబంధ గురుసుదర్శనమహాసు దర్శనబంధత్రితయము ముప్పదిరెండుదళముల పద్మబంధంబనంగ నెగడుబంధములుగొన్ని “ప్రబంధసంబంధబంధనిబంధన గ్రంథమందు” దెలిపినలక్షణంబులకు లక్ష్యములుగా గూర్చికటాక్షమున నేఁగూర్చినాఁడ నిదిపూర్వభాగ మిట్లింకను త్తరభాగమునబంధ లక్షణములనొసర్తు! లక్ష్యలక్షణములు లలితబంధముల క్రిందలిఖించికనువారి కెలమిఁగొలుపు విద్యాభిమాను లవ్విధమునముద్రింపఁ బూనినచోఁబంపఁబూనియుంటి లాక్షణికులార దోషంబులకుసహించి।గుణములగ్రహించి మన్నింపఁ గోరుచుంటి సంతతాన్యోన్యసామరస్యమునొసంగి। మనలదయచేతఁబుర జేతమనుచుఁ గాత॥

ఇట్లు
మండపాక పార్వతీశ్వరశాస్త్రి.

శ్రీ

(శుద్ధపత్రిక.)

| పుటపద్యపాదసంఖ్యలు. | తప్పు. | ఒప్పు. |
|---|---|---|
| ౩ - ౮ - ౧. | పయిఁశైగా- | పయిపైఁగా |
| ౯ - ౪. | ఛందంబెన్ని- | చందంబెన్ని. |
| ౫-౧౬ - ౪. | ద్వివిధాను. | ద్విముఖాను. |
| ౨౧ - ౩. | బేమూలాగ్ర. | బామూలాగ్ర. |
| ౨౪ - ౪. | తిన్।సలిపిన. | తిం।జలిపిన. |
| ౬-౩౩ - ౩. | గాంచుక. | గాంచుఁగ |
| ౮-౪౬ - ౨. | తిర్యక్చలాకా. | తిర్యక్ఛలాకా |
| ౧౦-౫౭ - ౪. | జెప్పు-మొప్పు. | జెప్పనొప్పు. |
| ౧౧-౬౪ - ౪. | సపర్యకుఁబర్యు. | సపర్యకుపర్యు. |
| ౧౩-౭౮ - ౧. | నాదిమముంచి. | నాదిపదంబు. |

శ్రీరస్తు.

శ్రీకాశీవిశ్వనాథాయజగద్గురుగణపతయేనమః.

మండపాకపార్వతీశ్వరకవీశ్వరకృతమగు

# ప్రబంధసంబంధబంధనిబంధనగ్రంథము.

## పూర్వపీఠిక.

క॥ శ్రీరసికులెన్నబంధో । ద్ధారమొనర్పఁదగునేర్పుఁదనకుంబలెనా
కారూఢిఁగలిగించిన । కారుణ్యమయాకృతిన్ జగత్పతి నెంతున్ ॥౧॥

సీ॥ శ్రీమత్పినాకినీసింధుతీరమునభాసిల్లునెల్లూరిలోనుల్లసిల్లు । పూండ్లవంశంబునఁబొ
డమియీపుడమిలోఁగవిపక్షపాతియన్ఖ్యాతివడయఁ । గడఁగియముద్రితగ్రం
థచింతామణియను పత్రికనుబ్రకటనమొనర్చు । శ్రీరామకృష్ణాఖ్యచేఁదనర్చు
నుదారకవిగోరివ్రాసినకారణమున ॥ గీ॥ మహితబొబ్బిలిపురినుండుమండపా
క । పార్వతీశ్వరకవికతిపయకవిత్వ।బంధములకొకలక్షణగ్రంథమిపుడు। క్రొ
త్తగానేర్చినట్లొనగూర్చెనిట్లు॥౨॥

చ॥ సుకవులుబంధలక్ష్యములెచూపిరిగానితదర్హలక్షణం । బొకరునుజూపరైరనితమ
ద్ధరణార్థముపూండ్లరామకృ । ష్ణకవిదృఢప్రతిజ్ఞఁదురసజ్జుఁడుగావునఁబూని
యుండెఁ-గా। తుకమునఁబార్వతీశ్వరుఁడుదోడ్పడఁదత్ఫలసిద్ధిక్రమే ॥ ౩ ॥

చ॥ కవులునిరంకుశప్రతిభగల్గినవారగుటన్ స్వతంత్రులై ।వివిధవిచిత్రబంధములువృ
త్తనిబంధములేకక్రొత్తక్రొ । త్తవిధమచిత్తవృత్తియెనిదానముగామనుగూర్చి
రైనసూ । క్ష్మవిధినానర్తులక్షణముమత్కృతలక్ష్యపురస్సరంబుగాన్ ॥౪॥

చ॥ అమలమతుల్ వినుండొకరహస్యముఁదెల్పెదసంప్రదాయసి । ద్ధములగుకొన్ని
బంధములుదప్పఁదదన్యములెప్పుడైనఁగ। ర్త్రమహిమనించుమించులగు-నిట్టిని
మిత్తమెఱింగినాదుపా। త్తముఁగనునప్పుడిప్పుడిదితప్పనితప్పనిడెప్పఁబోకుఁడీ॥


ఉ॥ నాల్గుతెలుంగులైనకవనంబునబంధకవిత్వమన్నిటం । దెల్గునఁగూర్చుటెన్నిటను
దీరనికష్టము-తద్విశిష్టరే । ఖల్గడమట్టునట్టులొకకట్టడపుట్టకయున్ననున్నబి।
ట్టల్గనుపట్టునెట్టనికడంగి తొడంగితిదీనిఁజేయఁగాన్ ॥౬॥

ఉ॥ చిన్నతనంబునందెపితృసేవయొనర్చువారణాసిఁగొ । ల్వన్నడతెంచుచుంబ్రకృ
తిబంధవిముక్తికిఁజిత్రబంధముల్ । మున్నవిముక్తనాయకుఁడుమోదిలఁగూర్చితి-
నాటిబంధము। ల్గొన్నియుదాహరింతునిఁటలోపములున్ననుసైఁపుఁడున్నతుల్ ॥

క॥ లక్షణములేనివానికి । లక్షణములభించెననితలంచియపేక్షన్ ।లాక్షణికులువీక్షింత
ర । సూక్షణకులుపేక్షగలిఁగిచూడకయున్నన్ ॥౮॥

గీ॥ నలినబాంధవసునుడబాంధవులఁగూడి । తారలెందాఁకఁదనరునందాఁకమత్కృ
బంధసంబంధబంధనిబంధనంబు । చిత్రకవసానుబంధమైచెలఁగుఁగాత ౯౯॥

{ మత్కృతశ్రీకాశీవిశ్వనాథశతకమునందలినిరోష్ఠ్య
బంధశతగర్భితచ్ఛత్రబంధబంధురసీసపద్యము. }




ద్వయభక్తు-
డు-
డయ్యి
మంత్రసిద్ధి
చే-
యమునగు
విముక్తిఁగ
నునఁద్రు-
దో
అవక కలి
గింపు-
మొనర్తుఁ

శ్రీమనస్సద్భవాతపపీడలడఁప । దర్శనంబిమ్ముసీసపద్యగనిరోష్ఠ్య
బంధశతగర్భితచ్ఛత్రబంధముఁగొని । కాశికావిశ్వనాథదుర్గాసనాథ॥

ఈసీసపద్యమందున్ననిరోష్ఠ్యబంధశతగర్భితచ్ఛత్రబంధశ్లోకము॥

శ్లో॥ రాకరాకత్రిరాకారా । రాజతాగగతాజరా।
రాగాసారరసాగారా । రాకారాత్రికరాకరా॥

☞ (ఇందలిబంధశతంబును-దీనియర్థంబును-గడపటవ్రాయంబడును. లక్ష్యముగా మాత్రముదాహరింపఁబడియె.)

## ✻ బంధలక్షణప్రకరణము. ✻

(ఛత్రబంధలక్షణము) ॥ చ॥ ప్రథమచతుర్థపాదముల వ్రాలనులోమ విలోమగా మితా । గ్రథితములున్న రెండునుసగంబున కే భ్రమకంబులిట్లువి । శ్లథవిధినుండదండమునఛత్రమునంగ్రమతః లిఖింపఁగాఁ । బృథివినిఛత్రబంధమగు,వృత్తము చిత్తము ద్రీతిదేయగుః॥ ... ... ... ...

(చామరబంధలక్షణము)॥ చ॥ తొలియడుగిందునందరయఁదుల్యము-పద్భ్రిమకత్వ మున్నయం। ఘ్రులకు సగంబునంద యొదఁగూడును- దీనికిఁ బట్టు-లాఱు-పై। యలుఁ గునఖడ్గబంధమునకంఘ్రులు మూడును నాల్గుబంతులై। సలుపుదురిట్టికీ లెఱిఁగి-చామర బంధము చామరాదులన్॥ ... ... ... ... ... ౨.

(ఖడ్గబంధలక్షణము)॥ మ॥ పిడికాదిందుది నాల్గునాల్గుదళముల్ పీఠాకృతిన్ నిల్పి - యొ। క్క-డుగందల్గునఁదచ్ఛిరోక్షరమె యాద్యంబంత్యమానట్లు పై। యడుగుల్ మూడును నాల్గుబంతులుగ వ్రాయన్ ఖడ్గబంధంబిదే। పుడమిన్ నేర్పరిగూర్పఁ జిత్రగతులంబొందున్ సుగంధ్యాదులన్॥ ... ... ... ... ౩.

(పద్మబంధలక్షణము)॥ మ॥ నలసంజ్ఞల్ దళసంఖ్యనొప్ప-దళవర్ణశ్రేణితోఁ గర్ణికా। తలవర్ణంబు లగించు చొప్పు కటి- లేదా- స్రగ్ధరాద్యంతది। గ్ధళవర్ణాళిప్రవేశనిర్గమన సాధారణ్యమొందన్ విధి। గ్ధళవర్ణంబులఁగూడి-యష్టదళసంజ్ఞం బద్మబంధంబగున్॥ ౪

(గ్రహచక్రబంధలక్షణము)॥ మ॥ అపసవ్యగ్రహచక్రమందు గ్రహనామైకైకము ఖ్యాక్షరం। బుపయోగార్హముగాఁగనంబడినటుల్ యోజించిపద్యాంఘ్రిగ। ర్భపరీతంబుగఁ జేసియో - వసుదళాబ్జంబట్లు సంధించియో। యుపలబ్ధిన్ గ్రహచక్రబంధము బుధుండూహించి కూర్పందగున్॥ ... ... ... ౫

☞ (ఇదే యష్టదళపద్మబంధంబునకుఁ బక్షాంతరలక్షణంబునగు.)

(నాగబంధలక్షణము)॥ మ॥ సరిగా-నల్ నవకోష్ఠముల్ నెఱపి-లో-సందంశరేఖింబర। స్పరరేఖల్ గదియించి పార్శ్వములధోభాగంబు కోణంబులుం। బరివేష్టింపఁగఁజుట్టి- పుచ్ఛముఖముల్ వ్రాసి గ్రేఖలఁదీర్చి స్ర। గ్ధరయో చంపకమాలయో యొగి నిడంగా నాగబంధంబగున్॥ ... ... ... ... ౬.

(పుష్పమాలికాబంధలక్షణము)॥ ఉ॥ సంధినొకక్షరంబు- నలుచక్కలతేకులనాల్గువర్ణముల్। సంధిలునట్లు స్రగ్ధరయొ చంపకమాలికయో మిథోగ్రసం। బంధముగల్గుతత్కుసుమమండలిలో నిడఁ -బుష్పమాలికా। బంధమగుం -బ్రతిప్రసవవర్ణము లేడగుఁ గూడఁబల్కినన్॥ ... ... ... ౭.

(చక్రబంధలక్షణము)॥ మ॥ పయిపైగాఁబదిచుట్లు నాఱుదళముల్ వ్రాసి గేఖలం దీర్చి- స్వా। హ్వయపత్త్యాహ్వయముఖ్య చిహ్నములు గన్పట్టంగఁ - బాదత్రయా। శ్రయరేఖాంత్యపదాశ్రయాదివృతిగా- శార్దూలవిక్రీడితా। హ్వయవృత్తంబు యథాక్రమంబుగ లిఖింపంజక్రబంధంబగున్॥ ... ... ... ౮.

(సర్వతోభద్రబంధలక్షణము)॥ మ॥ క్రమరీతిం జతురంగచక్రమున నర్థశ్రేణులందర్థప। ద్భ్రిమకంబై - ప్రథమాంఘ్రివర్ణములధఃపాదాదులందుల్యసం। ఖ్యముగాఁగల్గినదై-సగంబుతలక్రిందై-సర్వతోభద్రబం। ధమగుం - బాందిక దీనికెన్నిదవ చందంబెన్ని చందంబులన్॥ ... ... ... ... ౯.

(సౌధబంధలక్షణము.)॥ చ॥ ఒకటియుమూడు మూడొకటి- యొలిగ-మీదను గ్రిందఁ
గూర్చి- త్రి। త్రికములు సంధియుగ్మమునఁదీర్చి-చతుశ్శివ ధామభూమికా। త్రికముపైన
ర్చి-గర్భమునఁ గ్రేవలగంవముఁ గ్రిందుగానమ।ర్చి-కవులు సౌధబంధమునఁ జేర్చి-రచిం
తురు సీసపద్యముల్॥ ... ... ... ౧౦.

(గోమూత్రికాబంధలక్షణము)॥ మ॥ కుటిలంబైపోడ వైమిథోభిముఖమౌ-గోమూత్రి
రేఖాకృతి। స్ఫుట రేఖాద్వయి- రెండుగీట్లనడుమం బొందించియో-లేక-త।త్పటు రేఖాం
తరగేహంపజ్క్తి-యుగళిన్ వ్రాల్నింపియొండొంటఁబ। ల్కుటకర్హంబుగనో-ఘటింతురు
కవుల్ గోమూత్రికాబంధముల్॥ ... ... ... ... ౧౧.

(ఆందోళికాబంధలక్షణము)॥ మ॥ క్రమవక్రంబులుగాఁగ్రమేళకముజోకన్ దండ
ఖట్వాదిరూ। పములున్-సంధులయందుఁజిత్రకలశద్వంద్వంబు-పూబంతిమ। ధ్యమునం
దుం-దలక్రిందుగాఁజదువనర్హంబైనపద్యంబు హృ।ద్యముగా నందునఁ జేర్చి-కూర్చుఁ-జ
తురుండాందోళికాబంధముల్॥ ... ... ... ... ౧౨.

(శిబికాబంధలక్షణము)॥ శా॥ బంధజ్ఞానము లేనివారుశిబికాబంధంబెయాందోళికా।
బంధంబందురుగాని- నామమునురూపంబేకరూపంబులో। సంధింపంబడుశ్లోకమేకమ
యినన్ సంధానసంస్థానసం। బంధంబేకముగాదు గావునఁబృథగ్బంధంబులౌటబ్రమో॥

(మురజబంధలక్షణము)॥ చ॥ అరచదరంగపుంగములనంఘ్రులునాల్గును- ద్వాత్రిమ
ణ్నగా। క్షరములో మధ్యపట్కమొయొకండుగనుండఁగఁగూర్చి-వ్రాయఁగా। ము
రజసమాఖ్యబంధమగు-మూలకుమూలకు రేఖలుంచిపై। తెరువున వ్రాసిచూచిన నదే
యగు- రెంటను గామగామియై॥ ... ... ... ౧౪.

(కంకణబంధలక్షణము)॥ చ॥ కవియొకదానిలోనొకటిగా-వలయాకృతిగా-ద్విరేఖ
లం। గవియునటుల్ ఘటించి-కడఁకంగడియంబున నాద్యమంత్యమో। యవునొక
పద్యముంచ-నది-యక్షరసంఖ్యనితస్తతోగతిం। దివియ ననేకరూపులగు- దీనిన-కంకణ
బంధమంద్రిలన్॥ ... ... ... ... ౧౫.

(పద్మకోశబంధలక్షణము)॥ ఉ॥ నాళమునందెయాదిచరణంబులిఖించి-తదంతిమాక్ష
రం। బోలిగనాద్యమంత్యమగునోజ ద్వితీయతృతీయపాదముల్। కీలరి- కుట్మలంబున
లిఖింపఁగ-నంతిమమాదిపాదమం। దే లయమొందుఁగ్రిందుగ-నిదే-యలకుట్మలబంధమై
చనున్॥ ... ... ... ... ౧౬.

(లింగబంధ తులసీబంధ లక్షణములు) చ॥ శశిహయసాయకానలనిశాకరవహ్నిశ
రాశ్వకోష్ఠముల్। విశదముగానమర్చి-యొకవృత్తమునందుఁబొసర్చి-కుక్షిలోఁ। గుశ
లకవుల్ నిజేష్టమొనఁగూర్చి-యొనర్చిన-లింగబంధమౌఁ। బహుపతికింపుఁగాఁదులసిబం
ధమిదేయగుశౌరికింపుగాన్॥ ... ... ... ... ౧౭.

(డమరుబంధలక్షణము) ఉ॥ ప్రాంశువులైనసత్కవులు-భాసుర రేఖలు రెండు రెండు సం। దంశములీలవ్రాసి-వదనంబులు రెండును రెంటమూసి-గ। ర్భాంశగతాక్షరంబె మొదలై తుదయై తగునట్లుగూర్పఁగా। భ్రంశము లేకదే డమరుబంధమగున్ ద్విముఖాసుబంధమై॥ ... ... ... ... ౧౮.

(ఖేటబంధలక్షణము) చ॥ అలరులునాల్గునాల్గు వలయంబున గర్భమునన్ లిఖించి-య। య్యలరుల నాద్యమంత్యమగునంఘ్రులు రెండును-ముష్టిబంధన। స్థలములనున్న యంఘ్రులును-దద్గత వర్ణములాదులంతిమం। బులునగునట్లుమార్చి-సలుపుంగవియోగ్యగతి ఖేటబంధమున్॥ ... ... ... ... ౧౯.

(తరవారిబంధలక్షణము) చ॥ తుదమొదలల్గునం బ్రథమ తుర్యపదంబులకాదిఁ జేర్చి-పై। పదములు జాళువా మొనలినా పిడికట్టునజట్టుగా సగం। బదియిడి స్రాచ్చి వచ్చి-పిడికల్గునకుంగల సంధి వర్ణమం। దొదుగునటుల్ ఘటింతురిటులుర్విఁ గవుల్ తరవారిబంధమున్॥ ... ... ... ... ౨౦.

(త్రిశూలబంధలక్షణము) శా॥ ఏమై ముమ్మొనవాలుగా నలరు నట్లే రేఖలందీర్చి-యం। దామూలాగ్రము గాఁగ- నాళమున నాద్యంబుం-దదంత్యాక్షరం। బామూలాగ్రములొందశాఖలను మధ్యాంఘ్రుల్, చతుర్థాంఘ్రిక్రిం। దై ముఖ్యాంఘ్రినిఁ, జేర్చి-కూర్చినఁ- ద్రిశూలాకార బంధంబగున్॥ ... ... ౨౧.

(పరశుబంధలక్షణము.) శా॥ చేపట్టందగు కాండమందొకటి - తచ్ఛీర్షంబునన్ నల్గొనల్। చూపట్టందగు ఖడ్గమందుభయమున్-సొంపొంద-సంధ్యాదిగా। వేపట్టందగు తుర్యమాద్యపద సంవేద్యంబుఁ గావింత్రు-మే। ధా పాథోనిధులీవిధిం బరశుబంధంబుం బ్రబంధంబులన్॥ ... ... ... ... ౨౨.

(శరబంధలక్షణము.) చ॥ ప్రథమతృతీయవర్ణములు పార్శ్వములందు- ద్వితీయమగ్రమం। దధిగతమౌగతిన్ నిలిపి-యమ్మునఁ బూర్వపదమ్ముఁ గూర్చి-త। త్ప్రథమపదంబునం జరమపాదముఁ గ్రిందుగఁ జేర్చి-యల్గునన్। బుధుఁడిరుచోట్లనున్న పదముల్-నెరపన్ శరబంధమై తగున్॥ ... ... ... ౨౩

(చాపబంధలక్షణము.) చ॥ చిలుకుననాదిపాదమిడి-సింగిణిశింజిని చిల్కుతోడ సం। ధిలినదళంబులాదినిదుదిందగు చందమునన్ ద్విపాదము। ల్నిలిపి-చతుర్థమాది పదలీనముగా నొనరించి-యీగతిం। జలిపినఁ జాపబంధమగు, సంగతిమార్చిన మార్చఁగాఁదగున్॥ ... ... ... ... ౨౪

(తూణీరబంధలక్షణము.) శా॥ గోపీచందన రేఖలట్లు - శరయుక్తూణాకృతిన్ వ్రాసి-త। ద్రోపాగ్రంబులు తన్ముఖస్థలము తద్రూపద్విపార్శ్వంబుల। య్యైపాదంబుల నొందఁ - దుర్యచరణంబాద్యాంఘ్రిలోఁ గ్రిందుగాఁ। దోఁపన్ దీపిత రీతినిట్లు సలుపం దూణీరబంధంబగున్॥ ... ... ... ౨౫.

(ఉలూఖలబంధలక్షణము.) చ॥ భ్రమపడఁబోకుఁడీ- డమరుబంధము లూఖలబంధ మొక్కచం । దమునఁదనర్చునంచు నభిధానము- వర్ణవిధానముం-బ్రధా। నముగఁ బ్రధానిధానములు, నవ్యకవీశ్వర కావ్య సంవిధా । నము-విధిసన్నిధానసృజన ప్రణిధానము-చింత లెంతయుక్॥ ... ... ... ౨౬.

(ముసలబంధ కుంతబంధ లక్షణములు.) చ॥ ముసలమునందు మధ్యపదముల్ కొసబంతులు రెండు-కుంతమం । దుసరిగనాల్గు- ప్రాథమికతుర్య పదంబులిత స్తతోగతిం । బొసఁగును రెంటిదంటులను బుద్ధికొలందిఁ జమత్కరించి యీ । పస నెసఁగించినక్-ముసలబంధమగుం-దగుఁగుంతబంధమున్॥ ... .. ౨౭.

(అంకుశబంధలక్షణము.) శా॥ కాండాదిప్రసవంబునందును- దదగ్రంబందుఁబూర్వాంఘ్రియుం । గాండాగ్రాక్షర మాద్యమంత్యముగ ఖడ్గంబందునక్రొసియుం । పండక్ రెండును-దుర్యమాది పదమందగ్రాదిగ్రైక్రిందు గాఁ । గాండంబందునుబొందునంకుశ పదాంకంబైన బంధంబునక్॥ ... ... ... ౨౮.

(పతాకాబంధలక్షణము.) శా॥ స్తంభాకారమునందుఁ జాక్సరణముం-దత్రత్య వర్ణంబులా । రంభంబంతము నొనటుల్ ధ్వజపటాగ్రంబట్లయానట్లుత । చ్ఛుంభత్పార్శ్వములందు మధ్యపదముల్-శ్లోకాంతమాద్యాంఘ్రిగా।గంభీరాశయు లిట్లొనర్తురు పతాకాబంధమందంబుగాక్॥ ... ... ... ౨౯.

(హలబంధలక్షణము.) మ॥ హలకాండంబు యుగంబుసంధిలినచో నారబ్ధమై-దాని నే । వలగొంచుక్-హలమధ్యమందుఁ బ్రథమంబౌనంఘ్రి; మధ్యాంఘ్రులా। హలసంధ్యక్షరమాద్య మంత్యముగ నర్ధావృత్తినందేకనుం । దలక్రిందై ప్రథమాంఘ్రి నొందు హలబంధంబందుఁదుర్యాంఘ్రియుక్॥ ... ... ... 30.

(దర్పణబంధలక్షణము.) ఉ॥ స్వర్పతి దేశికార్యులగు సత్కవివర్యులు కార్యధుర్యులై । నేర్పుఁదలిర్ప వేర్పఱచి-నీరజకోశ నికాశ రేఖలక్ । దర్పణరూపమేర్పఱచి- దర్పకదర్పహృదర్పణంబు-దృ। క్తర్పణముంబొనర్ప-నది-దర్పణబంధమగుక్ వసుంధరక్ ॥

(కంకతికాబంధలక్షణము. దువ్వెన.) మ॥ కృతికర్తల్ కుతుకంబెలర్పఁ దొలుతక్ రేఖాకృతిందీర్చి- మ । ధ్యతలహ్రస్వము పర్యథఃక్రమ విశాలాగ్రంబునౌ దానిలో। నతిచిత్రంబుగఁబంచపత్రముల నాద్యంతాంఘ్రులంగూర్చి-కం । కతికాబంధ మొనర్తురున్న ఇరుప్రక్కల్ దొక్కి-సంధింజొరక్॥ ... ... ... 3౨.

(యోగదండబంధలక్షణము.) ఉ॥ ఇంచుకనిమ్న- మంచులనొకించుక నమ్రమునైన మాళిచే । మించిన యోగదండమున-మీదుగఁ గ్రిందుగఁబల్క నర్హతం । గాంచుఁ గవాంఘ్రులున్నవి సగమ్మునఁ గ్రమ్మరివచ్చు-నీగతిం। బంచిన యోగదండమనుబంధమగుక్ రచనాచమత్కృతిక్॥ ... ... ... ... 33.

(యతిదండబంధలక్షణము.) ఉ॥ గుంపులదండెనొక్కయెడు గుం-గొన క్రిందుగఁ గట్టి నట్టిప । ట్టుంపుఁబుటంబుఁ జుట్టుచుఁ-గడంగడ చుట్టుచు-సంధినొందున। ట్లింపుగమధ్య పాదములు-నేర్పడఁదుర్యము నాదిఁ జేర్చి- ని । ద్దంపురుచిన్ రచింతురిటు - దండికవుల్ యతిదండబంధమున్॥ ... ... ... ... ౩౪.

(కమండలుబంధలక్షణము.) చ॥ క్రమముగఁ బూర్వఖండమునఁ బ్రాథమికాంఘ్రి యు-వానియగ్రవ। ర్ణమె మొదటందుదంబొటలనాళమునన్ సగమేగివచ్చుఫాం। కమున ద్వితీయముత్తరపుఖండమునందుఁ దృతీయ- మాదిసా । త్మ్యమునఁ దురీయ - మొప్పఁ గఁ- గమండలుబంధమగుం- గుమండలిన్॥ ... ... ౩౫.

(జపమాలికాబంధలక్షణము.) ఉ॥ మేరుగ తాక్షరంబ నెడు మేరనుమీఁ అకమీఁబు పేరునం। జేసపదాఱువర్ణములచే- జపమాలిక పేరిబంధమై । హారతఁ గాంచు, షోడశదళాంబుజ బంధమొ-ఛత్రబంధమో । యైరుచియించువృత్తఫిటులైర చియించుటకర్హతంగనున్॥

(గళంతికాబంధలక్షణము. గళంతికయనఁ గాఁగూజా) చ॥ పాడవగు కంఠనాళము నఁ బూర్వపదం- బుదరంబునందు రెం । డడుగులు నాల్గుబంతులుగ-నంతిమమాదిమమం దుమీఁదుఁ గాఁ । దడఁబడకుండఁ జొప్పడువిధంబునఁ గూర్చియొనర్చినం-గనం । బడు ను- గళంతికాఖ్యమగుబంధము గ్రంథములం బ్రసిద్ధమై॥ ... ... ... ౩౬.

(అంగుళీయకబంధలక్షణము.) మ॥ సుకవుల్ మెచ్చఁగ- వద్దళాక్షరవృతిన్ శోభి ల్లుచున్నట్టినా । యకరత్నాయుతవర్ణమాయితముగా నాద్యంతపద్యుక్తిఁ బా । యక- సార్థప్రభమణత్వమొందితగుమధ్యాంఘ్రిద్వయంబంగుళీ । యకబంధంబున నంద మొందు జనబృందానందసంధాయియై॥ ... ... ... ౩౭.

{ తాడఘూబంధ - తర్కుబంధ - ముద్గరబంధ - వాశీబంధ - కుతుప
బంధ - ఖట్వాంగబంధ - కేళీజలశృంగబంధాఖ్యబంధసప్తకలక్షణము. }

ఉ॥ తాడఘు-సుత్తె; పెన్కదురు-తర్కువు; సమ్మెట-ముద్గరంబగున్; । బాడిత-వాశి; తైలఘటవాచకమౌఁ-గుతుపంబు; మంచపుం। గోడు శివాస్త్రభేదమగుఁ; గ్రోవియగున్-జలశృంగ మాఖ్యలం । గూడినరూపులేర్పఱచి-కూర్పఁదగున్ శరబంధవైఖరిన్॥

(హారబంధలక్షణము.) చ॥ దళదళవేష్టనంబుననథస్స్థలలంబిదళాంతరంబునం। గ్రశిమములేనిమధ్యదళగర్భమునొక్కనియాదిమాంతిమాం । ఘ్రిశరణమౌచుహారమణికీలితశిష్టపదంబులైనచో । విశదపుహారబంధమగు విశ్వవిచిత్రమనోహరాకృతిన్॥ ౪౦.

(కురంగ తురంగ మతంగజాదిబంధలక్షణము.)

☞ ఆదిపదముచే ఋక్ష మహోక్ష తరక్షు హర్యక్షాదులూహ్యంబులు.

చ॥ “ మొగము - గనుల్ - సెవుల్ - మెడయు - మూఁపును - వీఁపుఁబిఱుందు లొండుఁ బొం। దుగఁ బ్రథమాంత్యముల్ ” “ పదచతుష్టయమొందునుశిష్టముల్ నిజా।

ర్థగతుల" నిత్తెఱంగునఁగురంగతురంగమతంగజాదిబం । ధగణముకించిదంచితభిదా గుణమైగణుతింపఁగాఁబడుఁ॥ ... ... ... ౪౧.

(కాసారబంధలక్షణము.) ఉ॥ తీరచతుష్టయంబునద్వితీయతృతీయతురీయతీరముల్ । సేరినమధ్యపాదములచే- దొలుతీరముసోపనంబులుం । జేరిసశిష్ట పాదములదే రశ్మి- శృంఖలమేరమీఱి- కా।సారసమాఖ్యబంధమగు-సారకవుల్ మనసారమెచ్చఁగాఁ॥

(పాదుకాబంధలక్షణము.) శా॥ ధత్రీకారకదారుమస్తకతలస్థంబైనవర్ణంబుతోఁ। దత్రత్యాంగుళిసంగతార్ణములుప్రాదక్షిణ్యముంజెందిపా । దత్రాణద్వయినాందిహృ ద్యమగుపద్యంబేర్పడంగూర్పఁగా। ధాత్రింజిత్రతతరంబుగాఁదనరుఁగాదా-పాదుకా బంధమై॥ .. ... ... ... ౪౩.

(కర్తరీబంధసందంశబంధలక్షణము.) సా॥ కీలాద్యగ్రసమాప్తిగాఁగఁబ్రథమాంఘ్రి న్నిల్పఁ- దుర్యాంఘ్రియం। దేలీనంబగు, నాద్యమంత్యమునుసంధిస్థాక్షరంబౌనటుల్ । మూలంబంటఁగజంటగానడిపదంబుల్ సేసి, నీసారునం । బౌలుఁబంధములౌచుఁ- గర్తరియు- సందంశంబుఁగించిద్భిదఁ॥ ... ... ౪౪.

(దీనారబంధలక్షణము.) ఉ॥ నారసపుంగొనంబెనఁగొనంగనమర్చినచక్రమందు-నా। నారసవేత్తలౌననఁదనర్చి - దశాక్షరియిష్టపూర్తిఁజె । న్నారసమగ్రవృత్తమగునట్లు గనేర్పనఁగూర్పదీన-దీ । నారసమాఖ్యబంధమగు- నారసనారసనాగ్రవర్తియై॥౪౫.

(తులాబంధతులాయనబంధలక్షణము.) మ॥ రసనాఖ్యాకశలాక - నాదిపదమూ - ర్ధవ్యాప్తమౌఁ దుర్యమిం । దెసమాప్తంబగుఁగ్రిందుగా నితరముల్ తిర్యక్ఛలాకా ద్వయిం । బ్రసరించుం; గవులిట్లొనర్తురుతులాబంధంబు తజ్జిహ్వ - స్తంభస్మృతింబూ న నగుం దులాయనమహాబంధంబుగ్రంథంబులఁ॥ ... ... ౪౬.

(కపాలబంధలక్షణము.) ఉ॥నయనముఖాక్షివక్త్రిములు- నాసయు-భ్రూయుగమ ధ్యఫాలముల్ । రయమాగబ్రహ్మరంధ్రమును,బ్రాక్పదమొందు నదేవిలోమగా। మియ గుచునంత్యపాదమయిమించు, శిరోక్షరమాదిగాఁబరాం । ఘ్రియుగముచుట్టివా ర్యాంకను; ముగింపుదరిట్లుకపాలబంధముఁ॥ ... ... ... ౪౭.

(మణిశాణబంధలక్షణము.) చ॥ ముఖఫలకంబువంబ్రథమముం - బయిదండపురెం డుదండలఁ । శిఖరముఁజుట్టివచ్చుగతిశిష్టపదంబులు రెండునుండఁగా । లిఖితము ఖాంఘ్రినున్నడుగులీనమగుందలక్రిందుగాఁగ-ని । ట్లఖిలహితంబుగానిడుదురార్యమ ణుల్ మణిశాణబంధముఁ॥ ... ... ... ... ౪౮.

(పట్టికాబంధలక్షణము. అగసాలివానిపట్టెడ.) చ॥ ఉపరితలాశ్రయంబగునయో ఘనమందుఁబ్రదక్షిణాప్తినా । ద్యపదము-తచ్ఛిరోక్షరమె యాద్యమునంత్యమునౌ నటుల్ ద్వితీ ।యపదతృతీయపాదములు- నాదిపదంబునమీఁదుగాఁగఁదు ।ర్యపదము- పట్టికాఖ్యనలరారెడుబంధమునందుఁబొందగుఁ॥ ... ... ... ౪౯.

(వ్యజనబంధలక్షణము.) ఉ॥ వృంతమునన్ ముఖాంఘ్రిలిఖియించి తదగ్రిమవర్ణమా
దిమం । బంతిమమౌనటుల్ దళచయంబునమధ్యపదాక్షరంబులన్ । బంతిగవ్రాయఁ
గాఁజరమపాదముప్రాక్పదమొందు నీగతిం । బంతమమీఱఁగా-వ్యజనబంధముభవ్యజ
నుల్ ఘటింప్రఁడీ॥ ... ... ... ... ... ౪౦

(ఘంటాబంధలక్షణము.) మ॥ పిడిసూర్ధ్వాదిగనాదిపాదలిపులంబెంపొందఁగా
వ్రాసి-పై । యదుగుల్ రెండును రెండుప్రక్కలనుఘంటాకారముంజుట్టి-నేర్పడరం
గాలిఖియింపఁగాఁ - జరమపాదార్ణంబులూర్ధ్వంబుగా । నడుచుంబ్రాథమికాంఘ్రి
రూపము-ఘంటాబంధమందంటుచున్॥ ౪౧.

(నాగస్వరబంధలక్షణము.) మ॥ అతిచిత్రంబుగఁబూర్వఖండమునఁబూర్వాంఘ్రిం
బొసంగింపి-సం ! థితలక్ష్యాక్షరమాద్యమంత్యముగనెంతేవింతగామధ్యప ! ద్వితయం
బుత్తరఖండమందిడఁగఁదుర్యంబాద్యమైతోఁచు-నీ । గతినాగస్వరబంధమందమలరం-
గావింప నర్హంబగున్॥ ... ... ... ... ... ౪౨.

(కాహళబంధలక్షణము.) మ॥ అలనాగస్వరబంధమందుఁబలెనాద్యాంఘ్రింబ్రతిష్ఠిం
చి-య । వ్వలిఖండంబున రెండుపాదములుసొంఁబాలేగిరావ్రాయఁగాఁ-। దొలియంజం
జరమాంఘ్రిగుప్తమగు-నీతోయంబుగాఁజేయఁ-గా। హాళబంధంబు ప్రబంధకర్తృబిరు
దంబైయుండ మొందుండగన్॥ ... ... ... ౪౩.

(శంఖబంధలక్షణము.) మ॥ ఘనశంఖాకృతిగాఁబ్రదక్షిణపురేఖల్ దీర్చి - పూర్వా
ర్ధమం । దునెజంబూర్వపదంబుఁబైకినెఱపం-దుర్యాంఘ్రియుంగూడనం। దెనిగూఢం
బగుఁగ్రిందుగా నుపరిసంధిస్థాక్షరంబుఁతగాఁ। జనునర్థభ్రమకంబులొచుఁబెరయం
జల్ శంఖబంధంబునన్॥ ... ... . ౪౪.

(శలభబంధలక్షణము.) ఉ॥ ఆనన, లోచనాస్య, నయనా, వటు, పృష్ఠ, తదగ్ర
పృష్ఠ, సం । స్థానములందుఁబ్రాక్పదముతచ్చరమార్ణమురాకపోకలన్ । మానకనా
ల్గుపాదములమధ్యపదంబులురెండుఁదుర్యమా । పైననులోమతన్ శలభబంధమనం
దొలికాలునైతగున్॥ ... ... ౪౫.

(కమఠబంధలక్షణము.) ఉ॥ ఆదిపదాంత్యపాదములయక్షరముల్ -మఱి-మధ్యమాం
ఘ్రియం ! దాదిమతుర్యముల్ చరమమైక్యమునొందునటుల్ -ముఖాక్షికం । తాదిగఁ
జుట్టివచ్చుగతినచ్చపువృత్తముకచ్ఛపాకృతిం । బాదుకొనంజుమీ కమఠబంధమగుం
గ్రమ గుంభనఁబునన్॥ ... ... ... ... ౪౬.

(పాఠాంతరము.) ఉ॥ పాదచతుష్కపుచ్ఛముఖభాసురకచ్ఛపరేఖలందున । క్రా
దిగనిష్టవృత్తముమహత్తరయత్నమునన్ లిఖింపఁగాఁ । బ్రాదిగమస్తకాంఘ్రియవటుపు
చ్ఛగవర్ణములేదుమూఁడుసం। పాదములౌనిదేకమఠబంధమగున్ జనరంజనంబుగాన్॥

(నిశ్రేణికాబంధలక్షణము.) శా॥ ఏకాద్యంకములక్షరాంకములుగా నెక్కించి యో-
యిష్టవ । ర్ణాకీర్ణంబులుగాఁగఁగూరిచియు- సీసాద్యర్ధపాదాళులం । దేకీభావమునొం
దఁజేసి - యధిరోహిణ్యాకృతిం బండితా । నీకం బెన్నఁగఁజెప్పు - నొప్పునదియే నిశ్రేణి
కాబంధమై॥ ... ... ... ... ౫౭.

(డోలికాబంధలక్షణము.) మ॥ రహిమైనుయ్యెలతో ట్లుపట్టుకొనలారంభంబునంతం
బుఁగా । మహురాశ్చర్యకరప్లుతిం బ్రథమమొప్పం -దత్పదాద్యంతవ । ర్ణహితాద్యం
తమూలై గుణంబులగుఁదన్మధ్యాంఘ్రి - లాద్యంఘ్రినై । విహరించుం జరమాంఘ్రి -
గూర్తురిటులుర్విన్ డోలికాబంధమున్॥ ... ... ... ౫౮.

(వీణాబంధలక్షణము.) మ॥ మృదుభేకప్లుతిఁబర్వఁబూర్వపదమున్ మెట్లున్నచో వ్రా
సి-త । త్పదమూర్ధాక్షరమాద్యమంత్యముగ సాఁగా లేగియో సాగియో । మొదలంటం
బొడగొంచు దానఁడి పదంబుల్ వ్రాయఁబూర్వాంఘ్రియం । దదువాళించుఁదురీయ
పాద- మిది వీణాబంధలక్ష్మంబగున్॥ ... ... ... ౫౯.

(రుద్రవీణాబంధలక్షణము.) శా॥ సేబాసంచుఁగవుల్ నుతించుకరణిం జిత్రప్లుతిన్ దం
డెపై । తాఁబూర్వాంఘ్రిలిఖింపఁగాఁ - జరమపాదంబందులో డిందు-నా। లాబుద్వం
ద్వమానంబు మధ్యపదముల్సంధిల్లెడున్ - రుద్రవీ । ణాబంధంబున - రెండుపాంత్యలిపు
లున్మధ్యాంఘ్రులన్ నిల్పఁగాన్॥ ... ... ... ౬౦.

(కులాలచక్రబంధలక్షణము.) ఉ॥ కుమ్మరసారెచందమునగుండ్రని రేఖలునడ్డుగీఁట్లున
బ్రమ్మగ గీఁసి - చిత్రగతిఁబ్రాక్పదమంతరమందు-మధ్యపా । దమ్ములుచుట్టునుండగు
విధమ్మున వ్రాయఁ- గులాలచక్రబం । ధమ్మగుఁ - దుర్యమాదిమపదమ్మున నేకతనొం
దఁగ్రిందగాన్॥ ... ... ... ... ... ౬౧.

(లఘుసుదర్శనబంధలక్షణము.) ఉ॥ నాలుగుపత్రసంధులను నాలుగుపాళ్ళుగనాది
పాదమున్ । నాలుగుపెద్దరేకులను నాలుగుపాళ్ళగ మధ్యపాదముల్ । గ్రాలఁగ-నం
త్యమాద్యమయికన్పడు - నిన్నియు మధ్యవర్ణముం । దౌలు-నిదేకదా లఘుసుదర్శనబం
ధమటండ్రు పండితుల్॥ ... ... ... ౬౨.

(వీటికాబంధలక్షణము.) శా॥ ఆమూలాగ్రముగా- సిరాగ్రథితమౌ నాద్యాంఘ్రి-
మూర్ధాదిగా । ధీమంతుల్ గొనియాడమధ్యపదముల్ తిర్యక్సిరాసంధులన్ । ద్వైవము
ఖ్యమ్మునఁ గ్రుమ్మరుం- జరమపాదంబాదిపాదంబునం । దామగ్నంబగుఁ-గూర్తురిట్లు
కృతికర్తల్ వీటికాబంధమున్॥ ... ... ... ౬౩.

(దీనికేలక్షణాంతరము.) శా॥ ముక్కోణంబుగ నాగవల్లిదళముల్ పూగాదియోగం
బునన్ । నెక్కొఁజేసిలవంగసంగతముగా నిర్మించి. ప్రాక్తుర్యముల్ । చక్కంబెట్టి-
తదాదిగానడిమియంఘుల్ చుట్టురా నిల్పఁగా । ముక్కంటింగొలువంగ నూడిగమగుం
బో. వీటికాబంధమై॥ ... ... ... ... ౬౪.

(కళాచికాబంధలక్షణము.) ఉ॥ గ్రాంథికులూర్ధ్వఖండమునఁ బ్రాక్షురమాంఘ్రులుసంఘటింపఁ-ద । త్సంధినిబుట్టిచుట్టియిరుచక్కలనెక్కొనిమధ్యమాంఘ్రులా । గ్రంథిలమైన తమ్మపడిగమ్మునఁ గ్రమ్మ-నగుంగళాచికా । బంధము-దేవతాగురుసపర్యసుపర్యుచితోపచారమై॥ ... ... ... ... ౬౪.

(ఏకాదశరుద్రమండలబంధలక్షణము.) మ॥ ఎదుటన్ నాల్గును వెన్కనాల్గిరువులంజే ర్కకమాలింగముల్ । పొదలింపంబదునొక్కలింగమయగుంబో మధ్యలింగంబుతోఁ-బదముల్ నాల్గును మధ్యమాదిగ లిఖింపంజిత్రవిన్యస్తమై । యది యేకాదశరుద్రమండలసమాఖ్యాతంబైనబంధంబగున్॥ ... ... ... ... ౬౫.

(కాలచక్రబంధలక్షణము.) మ॥ ఘనఘంటానిమిషాదిసూచకశలాకామధ్యరేఖాత్రికం । బునఁబూర్వాంఘ్రి-శలాకికాగ్రలిఖితంబో నాడకిర్వాంకలం । బనియుద్ధభ్రిఘకంబుగానడిమిహజ్జల్ పర్వఁ-బూర్వాంఘ్రియం । దనిమగ్నంబగుఁ-గాలచక్రమను బంధంబందుఁదుర్యాంఘ్రియున్॥ ... ... ... ౬౬.

(నౌకాబంధలక్షణము.) మ॥ ఇరుకంబంబులనావనావ అలుగీ ల్లేర్పాటుగాగీఁనీ-ప్రా । క్చరణంబందొకపఙ్క్తిగానె అపఁగా-స్తంభద్వయీమూలగా । క్షురమూలంబుగవానిపైకినడియజ్జల్ ప్రాఁకియేవచ్చుఁ-బ్రా । క్చరమాంఘ్రిల్ మిళితంబులౌనిదియనౌకాబంధలక్ష్మంబగున్॥ ... ... ... ౬౭.

(మయూరబంధలక్షణము.) చ॥ క్షితిఁబురివిచ్చినట్లొకశిఖిన్ లిఖియించి-ముఖాక్షరాదిగా । నతులితచంద్రకప్రతతియందుఁబదత్రితయాశ్రయాక్షర । ప్రతతినిబోలె నాలుగవపాదముఁబాదములంటవ్రాసి-పం । డితులుమయూరబంధమనిదీనికిఁబేరిడిరారడంబునన్॥ ... ... ... ... ౬౮.

(నాసికామకురబంధలక్షణము.) మ॥ కుటిలాలంబశలాకనొక్కడుగు-తత్కోటిద్వయీవర్ణసం । ఘటితాద్యంతములౌచుదృఙ్మకురయుగ్మంబేర్పడంజుట్టివ । చ్ఛుటకర్ణంబుగమధ్యపాదములు-మించుం-దుర్యమాద్యాంఘ్రియై । నటియించుంగద-నాసికామకురబంధంబందునందంబుగాన్॥ ... ... ౬౯.

(దీనికేలక్షణాంతరము.) ఉ॥ దక్షిణవామనేత్రసమదర్పణబింబయుగంబుఁజుట్టిప్రా । త్యక్షముగాఁగనంబడువిధంబునఁబ్రాక్చరమాంఘ్రిలుం-దద । గ్రాక్షరముల్ మొదల్ తుదగనంతరపాదయుగంబుతల్లగ । త్పక్షశలాకలందిడిసిపర్వ-సులోచనబంధమైచనున్॥

(గదాబంధలక్షణము.) మ॥ గదచందంబునరేఖలేర్పఱచి-తద్గర్భంబునందొప్పిదే । గదులుండంబొదలించి-మధ్యకలితాగారంబెయారంభమై । పదముల్ నాల్గునుమూలమంటుకరణిన్ వ్రాయంగఁ-జిత్రప్లవా । స్పదమైశత్రుభయప్రదంబగు-గదాబంధంబదేయౌఁగదా॥ ... ... ... ... ౭౦.

(శకటబంధలక్షణము.) చ॥ నిడుపుగ రెండుదండెలుగనిల్పిన రేకలకడ్డు రేకులా। తిడి
నడిపట్లనైననయిదింట్లుగనుండలు రెండమర్చి-రెం। డ దుగులనుండలందు-నడియంజల
కులయందు-సంధిచో। ప్పడనడపింపుచుక్-శకటబంధము గాఁబ్రకటింతుసత్కవుల్

(సూక్ష్మగవాక్షబంధలక్షణము.) చ॥ అలచదరంగపుంగదులనంఘ్రిలునాల్గనుశృ
ఖలాకలక్ । నలుదెసలందిడంగ-నడినాల్గలిపుల్ తుదలుక్ మొదళ్ళుఁగాఁ । దలర
దొడంగి. క్రమ్మఱఁబదమ్ములునాల్గుఁగడంగి - తుండతుం । డలుగనడంగఁ-దానది
డంగగుసూక్ష్మగవాక్షబంధమై॥ ... ... ... ... ౭౨

(చిత్రవితానబంధలక్షణము.) చ॥ చదురున నెన్మిదెన్మదులచక్రపుటింట్లకునాల్గుచ
క్కలం । బదములునాల్గుజాలరులభాతిలిఖించి - తదంతరాళపుం । గదులఁదదాదికో
ణములఁగ్రమ్మఱఁబాక్ష్వరమాంఘ్రిలాదులం ! ఓదుముకఁగూర్చు-సత్కవివితానమ-
చిత్రవితానబంధముక్॥ ... ... ... ౭౩

(అల్పాష్టాపదబంధలక్షణము.) శా॥ కల్పింపంబడినట్టినెత్తపలకక్ గర్భాదిగానిం
డ్లలో । నిల్పంగాఁదగునర్ధపాదములు గానిండైనపద్యంబు-ని । ట్లల్పాయాసమనల్పక
ల్పనమునైయష్టాపదప్రాప్తిచే।నల్పాష్టాపదబంధమేర్పఁ-జతురుండష్టాపదప్రాప్తికిక్॥
(ఉత్తరదేశగ్రహచక్రబంధలక్షణము.) మ॥ ·సరిగానల్పదరంపుఁజక్రము - విదిక్చ
క్రంబుతన్మధ్యమం।దురుచక్రంబునమూలమూలలకు రెండుద్ధారముల్ గీతిత।చ్చరణద్వా
దశకంబునంజరణముల్ సంధిల్లహత్తింప - ను । త్తరదేశగ్రహచక్రబంధమగుఁ- బద్యం
బండెవేద్యంబగుక్॥ ... ... ... ... ... ౭౪

(సవ్యగ్రహచక్రబంధలక్షణము.) ఉ॥ జాగ్రదిరాసమగ్రులయి-చాలుగనాలుగు-
నాల్గునిల్వగా।నగ్రియులెన్నమధ్యములయందునొక్కఁడునైనరేఖలక్।విగ్రహమేర్ప
రించి- పదవిన్యసనంబొనరింతురేని- స.। వ్యగ్రహచక్రబంధమగు-ద్వాదశరాశినివేద్య
పద్యమై॥ ... ... ... ... ... ... ౭౫

(నందికేశ్వరబంధలక్షణము.) ఉ॥ పుంగవరీతిగీఁతలిడి - మోరమొదల్గొనితోఁక
దాఁక- సొం। పుంగవనంపుఁబెంపుఁ బెనుపుంగవదాఁటులనీటు-లబ్బరం। పుంగవణిం
పులాదిగలఘూరిచమత్కృతులున్నతిక్ సుధీ । పుంగపులెన్ననిట్లుసలుపుంగవి - సుందర
నందిబంధముక్ ॥ ... ... ... ... ౭౬

(కేయూరబంధలక్షణము.) మ॥ క్రమతక్ నాయకరత్నవర్ణము మొదల్గాఁజుట్టునున్న
ట్టిశ । స్త్రమణిస్థానములందుఁ- బాక్ష్వరమపాదంబుల్ పరివేష్టింప-మ । ధ్యమవర్ణాది
గమధ్యపార్శ్వములమధ్యాంఘ్రిల్ ప్రతిష్ఠింపఁ-జ ।క్రిమహేశాదిసురార్హణార్హమగు
చుంగేయూరబంధంబగుక్॥ ... ... ... ... ౭౭

(నాగాభరణబంధలక్షణము.) ఉ॥ అంగజభంగలింగమున - నాదిమమంచి - తదా
దిగాభుజం। గాంగమునందుఁ బ్రాక్పద - మనంతరపాదములుత్తమాంగప। ఙ్క్తిం-
గవియిచ్చవచ్చినగతిన్ శకలంబులుగాలిఖించి - యి। భ్భంగిభుజంగమాభరణబం
ధమొనర్చుఁదనర్చు నేర్పునన్॥ ... ... ... ౯౯.

(బిల్వదళబంధలక్షణము.) ఉ॥ మధ్యదళంబునందుఁ బ్రథమంబగునంఘ్రియుఁ - బ్ర
క్కతెకులన్। మధ్యపదద్వయంబునుఁ - జమత్కృతిమించలిఖించి - వృంతమం। దధ్య
షితంబుగానిడిన - నంతిమమాదిమమందుఁ జేర్చినన్। బాధ్యముగాదు - బిల్వదళబంధ
ము - సంధిచతుష్పథంబుగాన్॥ ... .. ... ౧౦.

(పంచకోణ - షట్కోణ - యంత్రబంధలక్షణములు.) చ॥ అలయక - కోనులై దయిన -
నారయినం - గలయంత్ర రేఖలన్। వలయమునందమర్చి ముఖవర్ణముఁ గర్ణికయందుఁ
జేర్చి - త। ద్దళములనొక్కటొక్కటిగఁ దక్కటివ్రాసిడ - నొక్కవృత్తమై। భళిభళి -
కోణసంజ్ఞనది - బంధమగున్ - నడివ్రాయిసంధిగాన్॥ ... ... ౧౧.

(గురుసుదర్శనబంధలక్షణము.) ఉ॥ ద్వాదశపత్రముల్ గలుగువర్తులరేఖలిఖించి - వృ
త్తపుం। బాదచతుష్కభిత్తములువ్రాయఁగఁ గర్ణికనున్నవర్ణమే। కాదు - తతాదివర్ణ
మునొకండయి కన్పడుచుండు దేనిలోఁ। ద్వాదశబంధమే - గురుసుదర్శనబంధమగు
న్వసుంధరన్॥ ... ... ... ... ౧౨.

(మహాసుదర్శనబంధలక్షణము.) శా॥ పద్యద్వాదశఖండమండలమునం బ్రత్యాది
వర్ణద్వయం। బాద్యంతాక్షరయుగ్మకంబభిమతాయత్తంబులై - వృత్తరే। ఖోద్యద్ద్వా
దశఖండమండలమునందొప్పారఁజొప్పింప - ని। ష్పాద్యంబైపాదలున్ సుదర్శనమ
హాబంధంబు గ్రంథంబులన్॥ ... ... ... ౧౩.

(వరదముద్రాభయముద్రాబంధద్వంద్వలక్షణము.) మ॥ కరమధ్యాక్షరమాద్యమం
త్యముఁగ - శ్లోకంబంగుళీపంచక। స్ఫురితంబౌగతి - ఖండఖండములుగాఁ బూర్వాం
ఘ్రులన్ వ్రాయఁగాఁ। జరమంబాద్యమునన్ విలోమగతిచేసంధిల్లుఁ బ్రత్యేకము। న్వ
రదానాభయదానముద్రలనుబంధద్వంద్వమిట్లేర్పడున్॥ ... ... ౧౪.

(కిరీటబంధలక్షణము.) మ॥ క్రమతన్ బంతులు దొంతులైతనర - నేకద్విత్రిపఙ్క్తిహ
ముల్। కమనీయాకృతిఁ జేర్చి - చిత్రగతి నగ్రంబాదిగామూడుపా - దములం జేర్పఁగ -
నాద్యవేద్యమగునంత్యం - బిట్లుగూర్పం - గిరీ। ట మహాబంధమగుం - గవీష్టముబలి
ష్ఠంబన్యథాసృష్టికిన్॥ ... ... ... ... ౧౫.

(దర్దురతాళబంధ లక్షణము.) మ॥ ముఖకీలాదిగ - మూలకీలములలో - ముఖ్యాం
త్యపాదంబులున్। శిఖరాభ్యంతరతోరణాకృతిగఁ దచ్ఛృంగోర్ధ్వతుండాకృతిన్। లి
ఖియింపందగుమధ్యపాదయుగ - మీలీలం బ్రకల్పించినన్। సుఖవేద్యంబయి - తాళ
బంధమనమించున్ దర్దురాకారమై॥ ... ... ౧౬.

(కుంచికాబంధలక్షణము.) ఉ॥ బంధురనాళమందుఁదొలుపాదము వ్రాసి - తదగ్ర వర్ణమే । సంధిగ - మధ్యపాదములు చక్రమునందిడ - నంత్యమాద్యమై । సంధిలుఁ బ్రీతిలో మ్యగతిసంగతి - నీగతిమించుఁగుంచికా । బంధము - గ్రాంథికుల్ దమప్రబంధములం బచరింత్రు వింతగాన్ ॥ ... ... ... ౫౭.

(ద్వాత్రింశద్దళపద్మబంధలక్షణము.) శా॥ పత్రంబుల్ పదియాఱులో ... - బ ఱుంబత్రంబులా మాత్రమే । పత్రంబౌనటు వ్రాసి - నీసములిఖింపం - గేసరాగ్రంబులం । బత్రాగ్రంబులనున్న వర్ణములచేఁ బద్యాంతరంబౌనిదే । ద్వాత్రింశద్దళపద్మబంధము - ప్రబంధశ్రీకి సద్మంబగున్ । ... ... .. ౫౮.

(సింహాసనబంధలక్షణము.) చ॥ జలధికరేందుహస్తయుగసద్మము లేర్పడునట్లు నేర్పునం । జెలువగు రేఖలం గలిపి - సింగపుగద్దియదిద్దితీర్చిన । ట్లలరిచి - బల్విచిత్రగతి సంఖ్యలు నాల్గును బూనిదానిలో । పలనిమిడింపఁగా - నదియ - భాసిలుఁగేసరిపీఠబంధమై॥ ... ... ... ... ౫౯.

(దీపబంధలక్షణము.) శా॥ దర్థ్వాంతక్రమరారటత్కకవి సందోహాస్యయాగాంబుద । ద్వార్థ్వానప్రపతత్స్వరూక్తిసుకవివ్యక్తీకృతాకారమై । యూర్థ్వాధఃపరసీయ రీతిఁజరణవ్యూహంబు నెక్కొల్ప - నం । తర్థ్వాంతక్షపణక్షమంబగుచు నుద్యద్దీపబంధంబగున్ ॥ ... ... ... ... ౬౦.

(వల్మీకబంధలక్షణము.) మ॥ శిరముల్ నాల్గుక్రమోన్నతంబులగు వాసిన్ వ్రాసి - నైజేసి మం । దిరముల్ గల్గునటుల్ ఘటించి - ప్రతిపజ్ఞ్యంబద్యపాదంబుల । క్షరవిన్యాసచమత్క్రియాస్పదముగా సంధింపఁగావచ్చు - న । వ్వరుసల్ పెంచినఁబెంచవచ్చు- నదియే వల్మీకబంధంబగున్ ॥ ... ... ... ౬౧.

(లఘునాగబంధలక్షణము.) చ॥ కుసుమశరాత్రిచేఁబెనచికొన్న సమున్నతపన్నగంబుల । ట్లసదృశరేఖలన్నెరపి- యందలి సంఘులనున్న వర్ణముల్ । గొసదనుకన్నమంబులుగఁగూర్చి విచిత్రగతిన్ లిఖింపఁగా । రసికజనాద్భుతంబగుచుఁగ్రాలును దేలఘునాగబంధమై॥ ... ... ... ... ౬౨.

(యాత్రికబంధలక్షణము.) ఉ॥ కాశికిఁబోయి - గంగఁగొని - కావడియందిడివచ్చువానిరూ । పాశయమొప్పవ్రాసి - యటసంఘులసంఘులు రెండు - కంధరా । దేశగవర్ణమాదినిమదిందగు రీతిగ మధ్యమాంఘ్రులుం । గాశలమొప్పఁ - గావడినిగల్పఁగ - యాత్రికబంధమైతగున్ ॥ ... ... ... ౬౩.

(ద్విశరచాపబంధలక్షణము.)చ॥ చతురతరెండురోపములచాపము రూపము వ్రాసి- తచ్ఛర । ద్వితయమునందుఁబ్రాక్చరమవృత్తపదద్వితయంబు- సంధిసం । గతలిపులాదులుందుదలుగా గుణచాపములందదన్యముల్ । జతగ లిఖింపఁగా- ద్విశరచాపసమాహ్వయబంధమైతగున్ ॥ ... ... ... ... ౬౪.

(మత్స్యబంధలక్షణము.) మ॥ నలుపక్షంబులుపుచ్ఛముంగలుగుమీనవ్యక్తిఁగల్పించి-త । జ్జలవిక్షేపణపక్షగాత్రరచతుష్కంబాదిమాంత్యాక్షరం । బులుగాఁ - బాదచతుష్టయంబిటునటుంబొంకంబుగాఁబోయిరాఁ। గలబింకంబుననందువ్రాయ- నది -సాక్షాన్మత్స్యబంధంబగున్॥ ... ... ... ... ౯౫.

(గణికాబంధలక్షణము.) మ॥ నిటలంబాదికటీతటంబుతుదగా - నేర్పొప్ప। నాప్యాంఘ్రియుం । బటువక్షోజఘనాక్షరంబులటుసంవాదిత్వమొందన్ - నట । న్నటికాపాణిపదంబులందునుపనంత్యంబాద్యమైమీఁదికు । ద్భటవృత్తిన్ నటియించునేని గణికాబంధంబు సంధిల్లెడున్॥ ... ... ... ౯౬.

(ఉపాంగబంధలక్షణము.) ఉ॥ ఆదిమమాదినాళమున - నంతిమమంతిమనాళమందుఁ - బై । పాదయుగంబుభ్రస్త్రికిరుప్రక్కలయందిడి - క్రిందినుండిఁదా । మీఁదికిఁబల్కినన్ సమత మెప్పవహింపఁగనొప్పువృత్తమా। హ్లాదముఁబొంగఁజేయుచుఁజెలంగునురంగదుపాంగబంధమై॥ ... ... ... ౯౭.

(ఉపధానబంధలక్షణము.) మ॥ ఘనకూష్మాండసమంబుగాజమిలిరేఖల్ దీర్చి-యొందుండిబ । ల్కినసేకాకృతిగాఁగనంబడెడు పోల్కింబద్దియంబెద్దియై। ననుదగ్రేఖలయందువ్రాయ - నది- యానందంబునొందించుఁదా । నినభిజ్ఞుండుపధాన బంధమని సంధించుం బ్రబంధంబునన్॥ ... ... ... ౯౮.

(పేటికాబంధలక్షణము.) ఉ॥ మూలికిమూఁతకున్ సరిగముఖ్యపదంబులిఖించి - దానిత । ర్వాతిపదంబులం జివరవర్ణములాద్యములంతిమంబులౌ । ఖాతినిప్రక్కలన్ నిలుపఁబ్రాక్స్వరమైక్యముగ్గల్గి - పేటికా । ఖ్యాతినిబొందుబంధమయి గ్రంథములందది గ్రంథిలంబగున్॥ ... ... ... ... ౯౯.

(కళాచికాబంధలక్షణము - ఝారీ.) శా॥ భృంగ్గారంబునకూర్ధ్వరంగము* - బహిశ్శృంగఁబధోరంగమున్ । శృంగారించిరనంగమూఁడడుగులంజిత్రప్లుతిన్ వ్రాయుఁగా । బంగారంబునఁజిత్రభంగినలరుంబైయంఘ్రిపూర్వాంఘ్రియై । పొంగారుం గనకాలుకాహ్వయమునంబొల్పొందుబంధంబునన్॥ ... ... ౧౦౦.

(పటీరకుటీరబంధలక్షణము - చందనపాత్రము.) ఉ॥ క్రమముగఁబీఠనాళములఁబ్రాథమికాంఘ్రి - తదూర్ధ్వపార్శ్వపా । త్రములనుమధ్యమాంఘ్రిలు - శిరశ్చషకంబుననంతిమాంఘ్రి - గూ । రిమిదళుకొందవ్రాసి - తలక్రిందుగఁబల్కినఁబల్కవచ్చు - సు । చ్ఛమహిమఁదెచ్చుఁగర్తకదిసారపటీరకుటీరబంధమై॥ ... ౧౧౧.

(ధూపబంధలక్షణము.) ఉ॥ మస్తకపాత్రమందుఁబ్రథమంబగునంఘ్రిలిఖించి - తత్పళ । న్యస్తశుభాక్షరంబమొదలైతుదగ్గొతగునట్లుపర్యఘో । వ్యస్తశలాకలన్ నడిమి

పాదములుంచఁగ - నంత్యమాద్యమై । నిస్తులధూపబంధమయి - నివ్వటిలుం గృతులం
జమత్కృతిన్ ॥ ... ... ... ... ౧౦౨.

(నీరాజనబంధలక్షణము.) ఉ॥ రాజితవిగ్రహాంజలిని బ్రాథమికాంఘ్రియుఁ దద్భు
ద్వయిం । దేజరిలన్ ద్వితీయము తృతీయము - బింబము నందురీయమున్ । భ్రాజితరీ
వ్రాయనది పాదమునుండియుఁ బల్కఁజాలి - నీ । రాజనబంధమౌను - ద్విజరాజకిరీ
టసమర్పణార్హమై ॥ ... ... ... ౧౦౩.

(మంత్రపుష్పబంధలక్షణము.) ఉ॥ ప్రహ్వతగల్గి - వృంతమునఁ బ్రాక్చరణంబులి
ఖించి - మధ్యముల్ । బహ్వభిరామపుష్పదళపఙ్క్తులలో పలవ్రాయఁ - దుర్యమున్
జిహ్వకుఁ బల్కరుచ్యమయి - చేరును బ్రాక్చరణంబు - మంత్రపు । ష్పాహ్వయబంధ
మందది శివార్చనయందుపచారమైతగున్ ॥ ... ... ౧౦౪.

(ప్రదక్షిణనమస్కారబంధలక్షణము.) ఉ॥ అంజలిబంధమందుఁ బ్రథమాంఘ్రి -భు
జంబుల మధ్యమాంఘ్రులు । రంజితనంత్యవిగ్రహమునం జరమాంఘ్రియు వ్రాసి పల్కఁ
గా । నంజలనుండి పైపయికి నంజలి దాఁకఁ దదేకవృత్తమై । మంజులమౌఁ బ్రదక్షిణనమ
స్కృతి బంధము ధీపురస్కృతిన్ ॥ ... ... ౧౦౫.

(విమానబంధలక్షణము.) చ॥ శిఖరగతత్రిశూలమునఁ జేర్పఁదగుం బ్రథమాంఘ్రి-త
ద్ఘటీ । లిఖితశుభార్ణమాదియగు లీలను బ్రక్కల మధ్యమాంఘ్రులున్ । సుఖగతి వ్రా
యఁ- దొంటిక్రియ సోపనముల్ ముఖభిత్తిహత్తి -త । న్నఖిలము మెచ్చనంతిమ మెయా
దిమమౌను - విమానబంధమై ॥ ... ... ... ౧౦౬.

(కైలాసమహాద్రిబంధలక్షణము.) ఉ॥ భాసురశృంగభాగములఁ బ్రాథమికాంఘ్రి
లిఖించి - ప్రక్కలన్ । వ్రాసినమధ్యపాదముల వ్రాలు మొదల్ తుదగాఁ దురీయము ।
ల్లాసము మీఱ వ్రాయఁగఁ జెలంగు విలోమతనైనఁ బల్కఁ - గై । లాసమహాద్రిబంధము
విలాసకలాసగసానుబంధమై ॥ ... ... ... ౧౦౭.

## గద్యప్రతినిధిగీతపద్యము.

సీ॥ శ్రీకవిత్వమండనమండపాకపార్వ । తీశవిరచితపదశీతికృతులలోఁ "ప్ర
బంధసంబంధబంధనిబంధనంబు" । నాఁగఁదగు గ్రంథమునఁ బూర్వభాగమయ్యె ॥

శ్రీశివార్పణమస్తు.

శ్రీరస్తుశ్రీః.